క్లుప్తంగా

జీఓ 343 అమలు చేయాలి



అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న రజక కులస్తులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : రజకులకు ఉపాధి కల్పించే విధంగా చెరువులపై హక్కు కల్పిస్తూ జీఓ 343 అమలు చేయాలని కోరుతూ గురువారం అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు ఆ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక మార్కెట్‌కు ఎదురుగా ఉన్న స్థలంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటును పరిశీలించారు. కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ ఆమనగంటి సైదులు, రాష్ట్ర కోశాధికారి ఆంజనేయులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రామచంద్రు, యూత్ అధ్యక్షులు నాగరాజు, సైదులు, ప్రవీణ్, ఉప్పలయ్య, సోమయ్య, రమేష్, అర్వపల్లి, మహేష్, లింగయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కొండేటి లక్ష్మమ్మ

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ విద్యార్థి అమరుడు వేణుగోపాల్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జాతీయ ఉద్యమం- జాతీయ నాయకుల చరిత్రపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు కొండేటి లక్ష్మమ్మ జాతీయ నాయకుల పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి సేవా సమితి నిర్వాహకులు కుసుమ సిద్ధారెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎంలు కృష్ణప్రసాద్, నారాయణ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నరేష్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న లింగయ్య

నాగారం : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ నాగారం గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ఆవుల నరేష్ గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తొడుసు లింగయ్యయాదవ్ ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, కన్నెబోయిన నాగరాజు, కొమ్ము యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



తిరుమలగిరి : పాడిరైతులకు మందులు పంపిణీ చేస్తున్న ఏడీ రవిప్రసాద్

తిరుమలగిరి (తుంగతుర్తి) : పాడి, పశుగణాభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీ డాక్టర్ రవిప్రసాద్ అన్నారు. గురువారం తాటిపాములలో జిల్లా పశు వైద్య, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారిని సీహెచ్.రజిత, డాక్టర్ మమత, పాడిరైతులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. గురువారం మండలంలోని కొత్తగూడెంలో పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ బి.అర్జున్, బత్తుల రవి, వెంకన్న, సర్పంచ్ పీరమ్మ, ఉపసర్పంచ్ వాక సుధాకర్, వీఎల్‌ఓ కేఎస్‌ఎస్ పద్మ, గోపాలమిత్ర, సురేందర్, ఓఎస్ యాదగిరి, రమావత్ భీముడు, రవీందర్, మురళి, శ్రీను, నర్సయ్య, శ్రీరాములు, సుమన్ పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



తిరుమలగిరి : కంటి వెలుగు ప్రారంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్



తుంగతుర్తిలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక

నాగారం : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్ష నిర్వహించిన డాక్టర్ దగ్గరి చూపు కోసం +1 పాయింట్ ఉన్న అద్దాలను అందజేశారు. తుంగతుర్తిలోని ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా మార్చుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, కంటివెలుగు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కూరం మణి వెంకన్న, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ జి.శోభారాణి, డాక్టర్లు హర్షవర్ధన్, కె.ఉమ, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, ఉపసర్పంచ్ భద్రయ్య, నాయకులు ఉప్పలయ్య, అంబయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి దృష్టి లోపాన్ని సరిదిద్దడానికే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తొండ గ్రామంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూ పటి అంజలీరవీందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శాతవాహనరావు, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, వైద్యాధికారిని వందన పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ చైర్‌పర్సన్

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేంధర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు తూర్పుగూడెంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం తూర్పుగూడెంలో వైద్యసిబ్బంది, గ్రామస్తులు శాలువాలతో దీపికను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితరాములు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీంసింగ్, ఏడీఏ జగ్గునాయక్, డాక్టర్లు నాగునాయక్, మమత, ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్, ఉపసర్పంచ్‌లు మహేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : రాష్ట్రంలో అంధత్వాన్ని నివారించడానికి సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఏపూర్‌లో ఎంపీపీ మర్ల స్వర్ణలతచంద్రారెడ్డితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సానబోయిన రజిత, తంగళ్ల వీరారెడ్డి, ఎంపీటీసీలు మిర్యాల వెంకటరెడ్డి, దామిడి మంజుల, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, తహసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎస్‌ఐ యాదవేంద్రరెడ్డి, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రత్యేక అధికారి శ్రీధర్ గౌడ్, శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని కాసరబాదలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎంపీపీ కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్ కొల్లు రేణుక, ఎంపీటీసీ బంటు నాగమ్మ, స్పెషల్ అధికారి రవికుమార్, వైద్యాధికారులు స్రవంతి, విజయ, అప్తమాలజిస్ట్ శ్రీదేవి, కంటి వెలుగు సూపర్‌వైజర్ ఫయాజ్, నాయకులు నరేష్, సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు (నీలిబండ తండా)లో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ స్రవంతిసతీష్, కౌన్సిలర్లు, వైద్యాధికారిని వందన, బిచ్చునాయక్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కంటి వెలుగు పథకం ప్రజలకు వరంలాంటిదని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా మండలంలోని జల్మాలకుంట తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రేచల్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష, మార్కెటింగ్ ఏడీ సంతోష్‌కుమార్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, వైద్యాధికారి స్రవంతి, కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ప్రత్యేక అధికారి రూపేందర్‌సింగ్, వైద్యాధికారులు డాక్టర్ మణిదీప్, డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్, ఎంపీఓ సందీప్‌కుమార్, హెచ్‌ఈఓ నర్సయ్య, సర్పంచ్, కుంభం ఉషారాణినాగరాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చివ్వెంల : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ భుక్యా సంజీవ్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని జి.తిర్మలగిరి గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, సర్పంచ్ కంచర్ల నిర్మలగోవిందరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్ ఇంతియాజ్‌ఖాతూన్, గుండాల కిరణ్, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీపీ రాజేష్, రేసు వెంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మిర్యాలలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, కనకటి సునిత, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, తహసీల్దార్ ఎండీ.జమీరుద్దిన్, డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఇందిర తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి



ఆత్మకూర్ (ఎస్) : శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ వెంకటనారాయణగౌడ్

జిల్లాలో 50 కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు : కలెక్టర్



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్

అర్వపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికై జిల్లా వ్యాప్తంగా 50 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్ తెలిపారు. జాజిరెడ్డిగూడెంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం మొదలైన కంటివెలుగు శిబిరాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. 18ఏళ్లు పైబడిన ప్రతిఒక్కరికి కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 1.20 లక్షల కుటుంబాలు కంటి పరీక్షలు చేసుకోనున్నాయన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ విజయ, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, డాక్టర్‌లు మణిదీప్, మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్, హెచ్‌ఈఓ నర్సయ్య, ప్రత్యేక అధికారి రూపేందర్‌సింగ్, సర్పంచ్ కుంభం ఉషారాణి, సిబ్బంది ఉన్నారు.

నాగారం : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 50 బృందాలను ఏర్పాటు చేసినట్లు, మరో మూడు బృందాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో కంటి వెలుగు ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీపీ కూరం మణివెంకన్న, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, డాక్టర్లు హర్షవర్ధన్, ఉమ, ఎంపీఓ రమేష్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : కంటి పరీక్ష చేయించుకుంటున్న వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి



నూతనకల్ : కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



పెన్‌పహాడ్ : అనాజిపురంలో ప్రారంభిస్తున్న ఎంపీపీ భిక్షం, జెడ్పీటీసీ అనిత



చివ్వెంల : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్

సైన్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



ఎం.తనుశ్రీ



జి.శ్రీనేహారెడ్డి

సూర్యాపేటటౌన్ : హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఈ), టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండెంటల్ రీసర్చ్‌లు సంయుక్తంగా నిర్వహించే పరీక్ష నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ జూనియర్ సైన్స్‌లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి లెవల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో ఆల్ ఇండియా లెవల్‌లో 171మంది ఎంపిక చేయగా అందులో తెలంగాణ నుంచి 17మందిలో జయ పాఠశాలకు చెందిన ముగ్గురు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ గురువారం తెలిపారు. ఈ సైన్స్ పరీక్షలో 10వ తరగతికి చెందిన జి.తేజశ్రీ, ఎం.తనుశ్రీ, జి.శ్రీనేహారెడ్డి అర్హత సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జేౖ9 విద్యార్థి ప్రతిభ



ఎం.గౌతమి

సూర్యాపేటటౌన్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఇండియన్ నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జే9 పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎం.గౌతమి ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ గండూరి ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుంచి మొత్తం 57మంది ఎంపిక కాగా సూర్యాపేట నుంచి జే9 పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు సుభాష్, అజయ్‌కుమార్ విద్యార్థి గౌతమిని అభినందించారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు కేశిడి రవీందర్‌రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, కాకి వెంకట్‌రెడ్డి, మంద పద్మారెడ్డి, లక్ష్మణ్, గిరిగౌడ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ



విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ చేస్తున్న రమేష్

సూర్యాపేట రూరల్ : మండలంలోని ఎండ్లపల్లి గ్రామ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు దండి అంతయ్య జ్ఞాపకార్థం అతడి కుమారుడు రమేష్ గురువారం టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు ఇటీవల పాఠశాలకు రూ.40వేలు విలువ గల సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పద్మ మాట్లాడుతూ.. రమేష్ సేవలు అభినందనీయమని అడిగిన వెంటనే రూ.60వేల విలువ గల టీ షర్ట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా రమేష్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు వెంకట నాగిరెడ్డి, యాదగిరిరెడ్డి, జానయ్య, సతీష్, దశరథ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరిలోని ఆయన నివాసంలో మండలంలోని పేరబోయినగూడెం గ్రామ ఉపసర్పంచ్ కడారి సత్తయ్యతో పాటు మరో 50మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భావించి ప్రజలు భారీ సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో గుండగాని అంబయ్యగౌడ్, ఎర్ర యాదగిరి, దోమల బాలమల్లు, రాంరెడ్డి, ప్రశాంత్, అంజి, పరుశరాములు, చంద్రమౌళి, రాంమూర్తి, యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

నూతనకల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా ఉండి సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీడీఓ ఇందిర, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల్‌రెడ్డి సేవలు మరువలేనివి



వేణుగోపాల్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : కొండేటి వేణుగోపాల్‌రెడ్డి సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో తెలంగాణ విద్యార్థి అమరుడు కొండేటి వేణుగోపాల్‌రెడ్డి 13వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరి మదిలో ఎల్లప్పుడూ గుర్తుంటాడని ఆయన అన్నారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండేటి లక్ష్మమ్మ, కుసుమ సిద్ధారెడ్డి, ఉపసర్పంచ్ రాంబాబు, మేకల శ్రీనివాస్, చెన్ను ప్రభాకర్‌రెడ్డి, నారాయణ వెంకట్‌రెడ్డి, జగన్, రాము, నవీన్, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సాల్వోజు నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నాగులపాటి అన్నారం ఉన్నత పాఠశాలలో నరేందర్‌తో పాటు 2001-02లో పదోతరగతి చదివిన స్నేహితులు విషయం తెలుసుకొని రూ.40వేలు జమచేసి నరేందర్ భార్య ఉమకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. తమ తోటి స్నేహితులకు ఆపద ఉంటే వెంటనే స్పందిస్తూ సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుంపుల వెంకన్న, ఎస్. వెంకన్న, రవి, వెంకన్న, సుందరయ్య, సామేల్, నరేష్ ఉన్నారు.

నూతనకల్ : మండల కేంద్రానికి చెందిన పిట్టల చినలింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుమారుడు ఉప్పలయ్య స్నేహితులు గురువారం కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కళ్లెం కృష్ణారెడ్డి, ఇమ్మారెడ్డి దామోదర్‌రెడ్డి, జూలూరి కేశవచారి, బూడిద శ్రీనివాస్, సామ ఉపేందర్‌రెడ్డి, ముత్తిరెడ్డి, స్వామి పాల్గొన్నారు.

మజీద్ నిర్మాణానికి ఆర్థికసాయం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో నిర్మిస్తున్న మజీద్‌కు టీఎంపీఎస్ రాష్ట్ర చైర్మన్ ఈదునూరి సంతోష్‌ముదిరాజ్ గురువారం మజీద్ కమిటీ నిర్వాహకులకు రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మజీద్ నిర్వాహకులు సావుద్దీన్, ఖాదర్, ఎక్బాల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుణగంటి మంగమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.18వేల చెక్కును గురువారం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగధరి వెంకటమ్మ, గంగధరి శ్రీను, కుక్కడపు సైదులు, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, మాదం వీరారెడ్డి, వార్డుసభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వజ్రమ్మ మృతికి పలువురి నివాళి



నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పట్టణంలోని కుడకుడకు చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు తల్లి వజ్రమ్మ బుధవారం తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. దీంతో గురువారం వజ్రమ్మ పార్థివదేహానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వజ్రమ్మ పార్థివదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. దీంతో వారి నిర్ణయాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, ధరావత్ రవినాయక్, మట్టి పెల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే ట్రస్ట్ లక్ష్యం



పుస్తెమెట్టెలు అందిస్తున్న దాతలు

భానుపురి (సూర్యాపేట) : భావితరాలకు మన సనాతన ధర్మాన్ని తెలియజేయడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లో గల ట్రస్ట్ సేవా మందిరంలో ఆర్థికంగా వెనుకబడిన ప్లంబర్ వృత్తి చేస్తున్న పట్టణానికి చెందిన ఉడుతల మల్లయ్య కుమార్తె యమున వివాహ నిమిత్తం దాతలు మిర్యాల శివకుమార్ కవితల ఆర్థిక సహకారంతో మంగళసూత్రం, మెట్టెలు అందజేసి మాట్లాడారు. శ్రీ వామనాశ్రమ మహాస్వామీజీ ఆశీర్వాదంతో ఆ ట్రస్ట్ అధ్యక్షుడు సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణలో దాతల సహకారంతో ఇప్పటివరకు 80మంది వధువులకు పుస్తెలు, మెట్టెలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రామయ్య, ఈగా విజయలక్ష్మి, మొలుగూరి పద్మావతి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి



పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న లక్ష్మయ్యగౌడ్

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను వినియోగించుకోవాలని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం హన్మంతరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని సాయిగౌతమి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 101మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో సాయిగౌతమి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యరగాని లక్ష్మయ్యగౌడ్, ఉపాధ్యాయులు సాలేహా బేగం, రాములు, బోసుబాబు పాల్గొన్నారు.